విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524 మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, జూలై 22 2025 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 279

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ పురోగతిపై రేవంత్ సమీక్ష

హైదరాబాద్ : తెలంగాణ రైజింగ్-2047పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ అభివృద్ధి, పురోగతిపై అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయానికి అనుగుణంగా వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి.ఏటీసీల అభివృద్ధి, పురోగతిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని సీఎం వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు అధికారులు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలని అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఫేజ్-1, ఫేజ్-2లో ఇప్పటి వరకు

49 ఏటీసీలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు అధికారులు. ఏటీసీలను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైతే నైపుణ్యం కలిగిన నిర్మాణ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందించే కోర్సులు అక్కడ నిర్వహించాలని సూచించారు. అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.గిగ్ వర్కర్స్ పాలసీపై సమీక్షగిగ్ వర్కర్స్ పాలసీపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. గిగ్ కార్మికులకు ప్రతిపాదిత పాలసీని సమీక్షలో ముఖ్యమంత్రికి వివరించారు అధికారులు. గిగ్ వర్కర్స్‌కు చట్టబద్ధమైన గుర్తింపు అంశాన్ని పాలసీలో ప్రతిపాదించారు అధికారులు. సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదనలు చేశారు. గిగ్ కార్మికుల పాలసీపై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ముఖ్యమంత్రి. సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్స్‌రెన్స్ సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

పార్టీ ప్రయోజనాల కంటే దేశమే

గొప్ప సిందూర్ తో రుజువు చేశాం ప్రధాని

న్యూఢిల్లీ :పార్టీ ప్రయోజనాలకంటే దేశమే ముఖ్యమని పేర్కొన్నారు భారత ప్రధాని మోదీ.. ఆపరేషన్ సిందూర్ తో మన ఆర్మీ శక్తిసామర్థ్యాలు ప్రపంచ దేశాలు గర్తించాయని చెప్పారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల కోసం లోక్ సభకు వచ్చే ముందు ప్రధాని మీడియాతో మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశామన్నారు. అందులో వందశాతం లక్ష్యాలను సాధించమని చెప్పారు. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని అంటూ . ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసిందన్నారు ప్రధాని. ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తుచేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. . ఈ మధ్య కాలంలో తాను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మన ఆయుధాలపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు.

తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు.దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది అని పిలుపు ఇచ్చారు. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టి ంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటికే 90 శాతం నక్సలైట్ల స్థావరాలను ధ్వంసం చేశామని చెప్పారు.. కలుగులో ఉన్న మావోయిస్ట్ లను బయటకు రప్పించామన్నారు.. దేశంలో నక్సల్ ఉద్యమం అంతరించినట్లేనని అన్నారు..

కాల్పులపై విచారణ ఏది

ట్రంప్ వ్యాఖ్యలు ఏంటి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఖర్గే

ఢిల్లీ : దేశంలో నేటి (జూలై 21) నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు, వారి గురించి సమాచారం కూడా లేదన్నారు. సైన్యానికి ధైర్యంమా పార్టీ మాత్రమే కాదు,

అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇంటెలిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు. శాంతి ఒప్పందం మ్యాటర్ ఏంటి?అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని 24 సార్లు పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. ట్రంప్ ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు? శాంతి ఒప్పందం జరిగిందా? ఒకవేళ జరిగితే, దాని వివరాలు ఏంటి? ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. దేశ ప్రజలకు, పార్ల మెంటుకు సమాచారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని ఈ సందర్భంగా ఖర్గే గుర్తు చేశార.

తెలంగాణలో ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య-వాయువ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, యానం మీదుగా సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవరణం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. అలాగే, ద్రోణి దక్షిణ కర్నాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 24 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది.

ఇందిరమ్మ ప్రభుత్వంపై

మీ దీవెనలు ఉండాలి : మంత్రి పొంగులేటి

భూపాలపల్లి/ రేగొండ, జులై 21 : రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం పై ప్రజల దీవెనలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని నూతన మండలం గోరి కొత్తపల్లి మండలంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు తో కలిసి పర్యటించారు. ముందుగా గోరి కొత్తపల్లికి చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే జీఎస్ఆర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పుష్పగుచ్చం ఇచ్చి ఘనస్వాగతం పలికారు.ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి అనంతరం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబుతో కలిసి ప్రారంభించారు. నూతన పోలీస్ స్టేషన్ ఎస్ఐగా దివ్యశ్రీ బాధ్యతలు స్వీకరించగా, వారిని ఆశీర్వదించారు. అనంతరం స్థానిక హైస్కూల్ గ్రౌండ్ లో

జరిగిన పబ్లిక్ మీటింగ్ లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నూతన మండలానికి రావడంతో వర్షం పడటం శుభసూచకమన్నారు. స్థానిక ఎమ్మెల్యేను గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించినట్లే రానున్న ఎన్నికల్లో ఇందిరమ్మ ప్రభుత్వానికి మీ దీవెలు ఉండాలని కోరారు. అనంతరం ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ గండ్ర సత్యనారా యణ రావు నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని ప్రతి పనిలో వారికి మంత్రులము పూర్తిగా సహకారం అందిస్తామని తెలిపారు. భారీగా వర్షం పడటంతో బహిరంగ సభను త్వరగానే ముగించారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాదంపై పౌర విమానయాన

మంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన.

న్యూఢిల్లీ :ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై లోక్?సభలో ప్రతిపక్షాలు ప్రశ్ని ంచిన నేపథ్యంలో.. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మ దాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం 171 ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహి స్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసా గుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి

అన్నారుదర్యాప్తు పురోగతిమొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు తెలిసింది. సాధార ణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీ దారుకు పం పడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటి సారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ ప్రక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు.

ప్రతిపక్ష నేతగా పార్లమెంట్‌లో

మాట్లాడే అవకాశం నాకు ఇవ్వట్లేదు : రాహుల్ గాంధీ

ఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఇవాళ ఉద యం ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ తనను మాట్లాడనివ్వట్లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ సమావేశాల్లో అధికార పక్షం పక్షపాతంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడటానికి అనుమతి ఇచ్చారని.. తనకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదని ఆరోపించా రు.'పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడే ందుకు అనుమతి ఇచ్చారు. ప్రతిపక్ష నాయకు లకు మాత్రం మాట్లాడేందుకు అనుమతి ఇవ్వడం లేదు. నేను

లోక్‌సభలో ప్రధాన ప్రతి పక్ష నాయకుడిని. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు నాకు ఉంది. కానీ వారు నన్ను మాట్లా డనివ్వట్లేదు. అభిప్రాయాలను తెలియజేసే అవకాశం నాకు ఇవ్వట్లేదు' అని విమర్శించారు.

రేవంత్ పాలనలో అన్నింటా సీన్ రివర్స్ -

భూముల ధరలూ డమాల్

హైదరాబాద్ : ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేదని.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ అయిందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందనిమండిపడ్డారు. తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సిద్ధిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టిందని హరీష్ రావు పేరొన్నారు.ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, 'కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు, నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరు బావుల మోటర్ల మెకానిక్లు మాత్రమే బాగుపడ్డారు' అని అన్నారు. 'ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేది. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి, అక్కడ చంద్రబాబు వచ్చాక సీన్ రివర్స్ అయింది. ఏపీలో ఎకరా అమ్మితే తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుంది. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక తెలంగాణలో

ఇలాంటి పరిస్థితి వచ్చింది. మళ్ళీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. గజ్వేల్ లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్‌లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది. నాయకులు ఎవరు గ్రూపుల జోలికి పోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందాం' అని ఎమ్మెల్యే హరీష్ రావు నేతలకు సూచించారు.నాగల్ గిద్ద మోడల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. జగిత్యాల రూరల్ మండలం, లక్ష్మీపూర్ గ్రామం గురుకుల పాంశాలలో ఫుడ్ పాయిజన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్, 48 గంటల్లో జరిగిన ఈ ఫుడ్ పాయిజన్ ఘటనలు కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనాలు.నిత్యం ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రోజురోజుకు దిగజారుతున్న గురుకులాల దీనస్థితి కనిపించడం లేదా?.. వరుసగా ఫుడ్ పాయిజన్ జరిగి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే మనస్సు కరగడం లేదా? కేసీఆర్ గురుతులు చెరిపేయాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి గురు కులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుండటం చారిత్రక నేరం.

స్థానిక సంస్థల ఎన్నికలకు

బీఆర్ఎస్ కసరత్తు

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు నిర్ణయించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తమ జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఈ సమావేశాలు నిర్వహించేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ లు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నేతలు పాల్గొనాలన్నారుకేటీఆర్.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీను అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తున్న మోసాలతో పాటు రేవంత్ ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలు, వైఫల్యాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం

చేయాలన్నారు కేటీఆర్. రైతు బంధు ఇవ్వకుండా అన్నదాతలకు రేవంత్ సర్కార్ చేసిన ద్రోహా న్ని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రం గా వేధిస్తున్నా కూడా ఈ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనాన్ని తెలియచేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల నుంచి సాగునీటి నుంచి విద్యుత్ సరాఫరా దాకా అన్నదాతలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని చెప్పాలన్నారు. రేవంత్ ప్రభుత్వ చేతకానితనం తో పాలన అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్న సంగతిని చెప్పాలన్నారు.

గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ

అమరావతి డిక్లరేషన్ ను విడుదల చేసిన చంద్రబాబు

వెలగపూడి : 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ గా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్ ప్రకటించారు. ఈ మేరకు ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్‌ను విడుదల చేశారు. ఇటీవల అమరావతి లో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు సీఓఓలు ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టుబడులపై చర్చలు సాగాయి.భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల

పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.

2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొం దించారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
మంగళవారం, జూలై 22 2025

ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులను సందర్శించి పేషెంట్లకు సరైన చికిత్సలు అందుతున్నాయా లేవా అని ఆరా తీశారు. అలాగే ఎమర్జెన్సీ వార్డు, సెంట్రల్ ఫార్మసీ, కిచెన్లను తనిఖీ చేసి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేషంట్లను మర్యాదపూర్వకంగా రిసీవ్ చేసుకోవాలని అలాగే డ్యూటీ విషయంలో క్రమశిక్షణతో నిర్వహించాలని సంస్థకు మంచిపేరుతీసుకురావాలంటే అది క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమము లో డి.వై.సీ.ఎం.వో ప్రసన్న కుమార్, సీనియర్ పి.ఓ ఎండి మదర్ సాహెబ్, మ్యాట్రాన్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

కళావైభవాన్ని చాటిన అల్ఫోర్స్ "నయా" సాంస్కృతిక కార్యక్రమాలు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వీణ 21,07,2025,,

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి ప్రణాళికలను రూపొందించాలని వాటిలో పాల్గొనేందుకు సహకారం అందించడమే కాకుండా తగిన ప్రోత్సహకాలను ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. దేశరాజపల్లెలోని ఒక ప్రైవేట్ వేడుక ఎ మందిరంలో "నయా" పేరుతో ఏర్పాటు చేసినటువంటి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాల మరియు వావిలాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రారంభానికి ముందు ఆయన సరస్వతి ఎ మాత చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగాన రేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కళావైభవాన్ని చాటి చెప్పాలని, కళల పరిరక్షణకై సమయం కేటాయించాలని విద్యార్థులకు తెలియపరచాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోవిద్యార్థులకు ప్రారంభం నాటి నుండి చక్కటి ప్రణాళికల ద్వారా వ్యూహాత్మకంగా, సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నిర్వచనంగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా వార్షిక ప్రణాళిక భాగంగా నిర్వహించినటువంటి పలు పోటీ పరీక్షలలో, ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా విద్యార్థి జీవితం విలువైనది రా! నాటిక మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి

హవేలీ ఘన్పూర్ మండలం జులై 21 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

హవేలి ఘనపూర్ మండలంలోని స్కూల్ తండా లో మూడవత్. బాన్సీ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం మండల నాయకులు మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి తెలుపగా వెంటనే స్పందించి పద్మ దేవేందర్ రెడ్డి బాన్సీ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.5,000/- ఆర్థిక సాయం చేశారు. బాన్సీ మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఆర్థిక సహాయంను స్కూల్ తాండ మాజీ సర్పంచ్ యశోద రంజా, మాజీ ఎంపీటీసీ మంగ్య నాయక్ లు సోమవారం బాన్సీ కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితోపాటు ఔరంగాబాద్ తండా మాజీ సర్పంచ్ లడికి పూల్ సింగ్, గ్రామ అధ్యక్షులు.పాండు,నాయకులు బాధ్య నాయక్, గొప్య నాయక్,రంజిత్ తదితరులు ఉన్నారు.

ప్రమాదాలు జరిగితేనే పట్టించుకుంటారా

చిన్న శంకరంపేట జూలై 21(మెదక్ టుడే): రోడ్డు మరమ్మత్తుల విషయంలో వాహనదారులకు ప్రమాదాలు జరుగుతేనే అధికారులు పట్టించుకుంటారా అంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న శంకరంపేట పట్టణ కేంద్రం చేగుంట మెదక్ రహదారి పద్మ నారాయణ గుట్ట వద్ద పరిసర ప్రాంతంలో పదుల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయి. పరిశ్రమలకు భారీ వాహనాలు రాకపోకలు వస్తు పోతుంటాయి హైదరాబాద్ కు మెదక్ జిల్లా కేంద్రం నుంచి వయా తూప్రాన్ మీదుగా బస్సులు ఆటోలు వెళ్తుంటాయి వాహనదారులు ఈ రహదారి గుండా నే ప్రయాణించాల్సి వస్తుంది ఈ రోడ్డులో గత కొద్ది నెలలుగా గుంతలు ఏర్పడి పాదచారులకు వాహనదారులకు ఇబ్బందులుగా మారుతున్న అధికారులు స్పందించకపోవడం తో ప్రమాదాలు జరిగితేనే అధికారులు స్పందిస్తారా అంటూ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి గుంతను పూడ్చి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మెదక్.. హవేలీ ఘనపూర్ మండలం జులై 21 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి-ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.సోమవారం హవేలీ ఘన్పూర్ మండల సర్దన గ్రామం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు.ముందుగా సిబ్బంది హాజరు పట్టిక,ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలుతదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మెదక్ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని చూర గొంటున్నారని చెప్పారు.ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి సారించాలనిచెప్పారు.తనిఖీలో , ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

చేగుంట శ్రీ ఉజ్జయిని మహంకాళి రెండవ వార్షికోత్సవాల మూడవరోజు భాగంగా తాపీ మేస్త్రీల అన్నదాన కార్యక్రమం

చేగుంట జులై 21 మెదక్ టుడే న్యూస్ : చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ వార్షికోత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, ఉత్సవాల భాగంగా నేడు అమ్మవారికి సమర్పించిన చీరల వేలంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉసికే శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉత్సవాలు దాతల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మూడు రోజులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయడం అదేవిధంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హవేలి ఘనపూర్ మండలం జులై 21 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి కుచన్ పల్లి జడ్.పి.హెచ్.ఎస్ లో 10వ తరగతి చదివిన 1993-94(31)సంవత్సరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈ రోజు హవెళి ఘనపూర్ సిద్ధి వినాయక ఫంక్షన్ హాల్ లో చేయడం జరిగింది ఈ సందర్భంగాచదువుకున్న రోజుల పాత జ్ఞాప కాల జ్ఞాపకం చేసుకుంటూ 31 సంవత్సరం కట్ చేసిన తర్వాత ఈరోజు కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చదువుకున్నప్పటి రోజులు జ్ఞాపకం చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు %య%, ఏగొండ, గోవర్ధన్ చారి, వెంకటేష్, సిద్ధి రాములు, సాయ గౌడ్, నరేందర్ రెడ్డి,సురేష్ గౌడ్, ఖాజా మియా, గోపాల్,కిష్టా గౌడ్, పద్మా రావు,సరిత ప్రభావతి, సరస్వతి, దత్తమ్మ, సునీత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

రైతులకు సన్న వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

మెదక్ జిల్లా, జులై 21 (మెదక్ టుడే):- రైతులకు సన్న వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మరోసారి మోసమే మిగిలింది అంటూ ఆరోపించారు సన్న వడ్లు కాంట పెట్టి మూడు నెలలు గడిచిన నేటికీ రైతుల ఖాతాల్లో బోనస్ నగదు జమ కాకపోవడం పై కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలుసుకోవచ్చని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు సన్న వడ్ల బోనస్ ను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు, లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సురేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, ఓబిసి అధ్యక్షుల శివశంకర్, యువ మోర్చా నాయకులు మధు, బూత్ అధ్యక్షుడు కిషోర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్? వ్యాధులపై అప్రమత్తత, రేషన్? కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై

- హైదరాబాదు నుండి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్,

మెదక్ జులై 21 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి హాజరైన ఉప ముఖ్యమంత్రి మల్లిభట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,దనసరి అనసూయ సితక్క, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు మెదక్ కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదనవు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డిఎం సివిల్ సప్లై నిత్యానంద్ ఈ ఇరిగేషన్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఇతర జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం లికలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో రివ్యూ చేస్తూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలను తూ చ తప్పకుండ జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు పాటించాలన్నారు జిల్లా లో ఉన్న ఫర్టిలైజర్ షాప్ లకు రెవిన్యూ, పోలీస్ అధికారులను నియమించే విధంగా వివరాలు ఇవ్వాలిసిందిగా వ్యవసాయ అధికారికి తెలిపారురేషన్ కార్డు లు ఇంకా ఎన్ని పంపిణి చేయాలిసి ఉన్న వివరాలను ఇవ్వాలని సివిల్ సప్లై అధికారులకు తెలిపారు ఇరిగేషన్ కి సంబందించి చెరువుల నీటి నిల్వల వివరాలను రోజువారీగా సమర్పించాలన్నారు ఇరిగేషన్ అధికారుల అధిక వర్షాలు వరదల వల్ల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షాలు వరదల వల్ల చెరువులలో నిండి కట్టలు తెగే ప్రమాదం ఉండవచ్చునని ముందే గుర్తించి తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ఫీవర్ సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలని డయాగ్నస్టిక్ హబ్ నుండి రిపోర్టులు త్వరితన తెప్పించుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలని ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారులకు వివరించారు.మున్సిపాలిటీలో శానిటేషన్ ఫాగింగ్ విషయంలో కలెక్టర్ తగు సూచనలు చేస్తూ మున్సిపాలిటీలో ఫాగింగ్ మిషన్లు వివరాలు ఫాగింగ్ సమర్ధవంతంగా నిర్వహించాలని, తెలిపారు.వర్షాలకు సంబందిం చిఆర్డీ వో, తహసీల్దార్ లు అప్రమత్తం గా ఉండి... రోడ్ డ్యామేజ్ జరగకుండా...కాలువలు తెగకుండా...వరదల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు

అనిల్ హత్యపరస్పర విబేధాలు కారణం జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు వెల్లడించారు.

మెదక్ జులై 21 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి మెదక్ జిల్లాలోనీ సంచలనం సృష్టించిన కేసు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.కూల్చారం మండలంలోని ఈ నెల 14న రాత్రి 8 గంటలకు వరిగుంతం వద్ద అనిల్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడనీ జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలో తెలియజేశారు. సోమవారం రోజున మెదక్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన వరిగుంతం సబ్ స్టేషన్ వద్ద జరిగిన ప్రమాదం అనుకున్నారు కానీ అనిల్ బాడీపై బుల్లెట్ గాయాలు ఉండటంతో ఘటన స్థలానికి వెళ్ళామని చెప్పరు.ఘటన స్థలంలో 4 బుల్లెట్ షల్స్ లభించాయినీ అనంతరం ఈ కేసు విషయంలో ఇద్దరు డీఎస్పీలు, ఏడుగురు సీఐలతో దర్యాప్తు ప్రారంభించాంమని అనిల్ హత్య కేసుని లోతుగా దర్యాప్తు చేశామని పేర్కొన్నరూ.కుటుంబ సభ్యులను విచారణ చేసి అనుమానితులను విచారించాముఇందులో రవీందర్ రెడ్డి, నాగరాజు, ఫరిద్ విజయవాడకు చెందిన చిన్నా హత్యలో ఉన్నారనున్నారు.మొత్తం ఏడుగురు అనిల్ హత్యలో పాల్గొన్నారనీరవీందర్ రెడ్డి అనిల్ మధ్య మొదట్లో మంచి సంబంధాలు ఉండేవినీరాను రాను ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయినీ అన్నారు.రవీందర్ రెడ్డి భూముని అనిల్ కౌలుకు చేశాడు ఆ సమయంలో వివాదం ఏర్పడిందినీరవీందర్ రెడ్డి, అనిల్ మధ్య గ్రామంలో గొడవలు మొదలయ్యాయినీ రవీందర్ రెడ్డి భూమిని అమ్మనివ్వకుండా అనిల్ అడ్డుపడ్డాడనీ వివరించారు.నాగరాజు అనే వ్యక్తి సర్పంచ్ గా పోటీ చేస్తా అంటే అనిల్ బెదిరించాడనీ%ూ1, ూ2,ూ%3 లతో అనిల్ కి గత కొంతకాలంగా గొడవలు ఉన్నాయినీముగ్గురు కలిసి అనిల్ ని చంపేయాలని అనుకున్నారనున్నారు.కత్తులతో హత్య చేస్తే అనిల్ తిరిగి దాడి చేసే అవకాశం ఉందని గన్ తో కాల్చి చంపాలని అనుకున్నారు కానీబీహార్ లో సుచిత్ అనే వ్యక్తి వద్ద గన్ కొనుగోలు చేసి ఫరిద్ అనే వ్యక్తి నేపాల్ సరిహద్దుల్లో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారని గన్ తో జమ్మికుంటలో ట్రైన్ దిగిన ఫరిద్ కి నాగరాజు పికప్ చేసుకున్నాడుఅనిల్ తో పాటు శేఖర్, నాగభూషణం అనే వ్యక్తి 14న గాంధీ భవన్ కి వెళ్లారుహైదరాబాద్ లో ఓ సెటిల్ మెంట్ కోసం ముగ్గురు కలిసి వెళ్లారనీ చెప్పరు.హత్య జరిగే వరకు నిందితులు అనిల్ తోనే ఉన్నారుఓ ఆల్టో కారు, మరో కారులో అప్పటికే అనిల్ ని హత్య చేయాలని ప్లాన్ చేసుకున్నారువరిగుంతం వద్ద షాబుద్దిన్ అనే వ్యక్తి అనిల్ పై కాల్పులు జరిపి హత్య చేశారుఈ కేసులో ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశామనీఇద్దరు పరారీలో ఉన్నారాని మిగతా ఇద్దరిని వారిని త్వరలో పట్టుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మహేందర్ రెడ్డి మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ డీఎస్పీలు సీఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గన్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...

చేగుంటలో శ్రీ ఉజ్జయిని మహంకాళి ఫలహారం బండిని

ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు



చేగుంటలో నాకు సికింద్రాబాద్ బోనాల పండుగ గుర్తుకు వస్తుంది హరీష్ రావు

చేగుంట జులై 21 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల కేంద్రంలో గతం రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న మహంకాళి ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఈరోజు డిష్ రాజు ఆధ్వర్యంలో పలహారం బండి కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరైనారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ నాకు చేగుంటలో సికింద్రాబాద్ బోనాల పండుగ గుర్తొస్తున్నది అన్నారు. చేగుంట పారిశ్రా పరంగా చాలా అభివృద్ధి చెందింది,గత సంవత్సరం కూడా డిష్ రాజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి వర్షం పడ్డ కారణంగా మేము ఇంటి వరకు వచ్చి వెళ్ళిపోయాము ఈసారి ఆ వరణ దేవుడు కూడా కరుణించి వర్షం పడలేదు అందువలన ఈ ప్రోగ్రాం ఇంత గ్రాండ్ సక్సెస్ గా నడుపుతున్నది ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ తల్లిని దీవెనలు అందరికీ ఉండాలని త ను అన్నారు ఈ కార్యక్రమంలో హరీష్ రావు తో పాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఫలహారం బండి నిర్వాహకులు డిష్ రాజు మాజీ సర్పంచ్ మంచికట శ్రీనివాస్ వి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, సుభాష్ రెడ్డి, రాజిరెడ్డి, మహంకాళి గుడి కమిటీ చైర్మన్ ఉస్కే శ్రీనివాస్ , ఎర్ర యాదగిరి అన్నం రవి గుండ్ల సంపత్ మహమ్మద్ అలీ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగినది.

కుల వృత్తులను నాశనం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్, జూలై 21 : కుల వృత్తులను కాపాడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని నాశనం చేయాలని చూస్తుందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏ కుల వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆదాయం వచ్చే కుల వృత్తులను ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందన్నారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు. గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి. ఉప్పల్‌లో తాటి చెట్లు కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారు.ఓఆర్ఆర్ లోపల కల్లు నిషేదానికి కుట్రకల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్ని ఒకరిద్దరి చేతుల్లో నడుస్తున్నాయి. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు. ఎన్టీఆర్ మధ్య నిషేధం సమయంలోనూ కల్లును నిషేధించలేదు. కల్లు, నీరాకు ఔషధ గుణాలు ఉంటాయి. నీరాను ప్రైవేటు వాళ్లకు అప్పగించారు. కుల వృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది. కల్తీ పాలు అరిటకట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారు.కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయంనియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు. దాదాపు 35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటున్నారు. కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరనేది ప్రభుత్వం తేల్చాలి. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? బఈఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాం. హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాం. కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం. మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాం. వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాం. నిజామాబాద్‌లో గౌడ కులస్తులపై నిషేధంనిజామాబాద్ జిల్లాలో గడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు ఉన్నాయి. కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటుంది. తాము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి, కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. అలాగే తాటి చెట్లు నరికిన వారిపై కేసులు పెట్టాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్ ప్రశాంతం

- జీవో 49 రద్దు చేయాలని ఆదివాసీ సంఘాల డిమాండ్
- డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- మూతపడిన వ్యాపార దుకాణాలు

ఆదిలాబాద్ : టైగర్ కారిడార్ పేరిట గిరిజనులు, గిరిజనేతరులు హక్కులకు విఘాతం కలిగించే జీవో 49 వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఆసిఫాబాద్ కాగజ్‌నగంఅటవీ డివిజన్ లో 339 గ్రామాలపై ప్రభావం చూపే జీవో నెంబర్ 49 ను వ్యతిరేకిస్తూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం నుండి ఆదివాసీ సంఘాల ప్రతినిధులుఆదిలాబాద్, ఉట్నూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల డిపోల ఎదుట బైఠాయించి ఆర్టీసీ బస్సులను అడ్డుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో అటవీ అధికారుల పెత్తనం సహించేది లేదని నినాదాలు చేశారు.తెల్లవారుజాము నుంచేఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉదయం 4 గంటలకే ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివాసులు బైఠాయించారు. బస్సులను కదలిని ఇవ్వకుండా అడ్డుకోవడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. ఉట్నూరు, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ లో ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. మధ్యాహ్నం 12గంటల నుండి ఆర్టీసీ బస్సులు యధావిధిగా రోడ్డు ఎక్కాయి. మధ్యాహ్నం వరకు దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసి ఉంచగా, ఆ తర్వాత తెరుచుకున్నాయి. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. బంద్ ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు.భూములపై హక్కులు కోల్పోతారు.జీవో నంబర్ 49 అమలుతో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కోల్పోతారని సంగం రాష్టనాయకులు గోడం గణేష్ అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 49, టైగర్ జోన్ల ఏర్పాటు వల్ల ఆదివాసీలు తమ భూములను కోల్పోతారని, వారి జీవన విధానం దెబ్బతింటుందని ఆదివాసీ సంఘాల నేతలు పేర్కొన్నారు.

చిరునవ్వులు పంచేందుకు ప్రయత్నిస్తున్నాం
గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంపై కేటీఆర్ హర్షం

హైదరాబాద్, జూలై 21 : గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా విరాళాలు, సంక్షేమ కార్యక్రమాలు చేయడం ద్వారా చిరునవ్వులు పంచేందుకు ప్రయత్నిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంతో స్ఫూర్తిపొంది ఎంతో మంది ఇందులో భాగస్వాములవుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. ప్రతిభావంతులైన వారి బంగారు భవిష్యత్తు కోసం సాయం చేయడానికి ముందుకొస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతగా ఉండాలన్నారు.గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం స్పిరిట్‌తో ప్రముఖ న్యూరోఫిజిషియన్ డాక్టర్ చంద్రశేఖర్ పాతకోటి, ఆయన సతీమణి డాక్టర్ ప్రణయవాణి పేద వైద్య విద్యార్థినికి సాయం చేసేందుకు ముందుకొచ్చారని తెలిపారు. పేదింటికి చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని సుస్మిత వైద్య విద్య కోసం లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు.అలాగే మహబూబ్ నగర్ జిల్లా తిరుమలగిరి తండాకు చెందిన ప్రతిభావంతమైన నిరుపేద విద్యార్థి చంద్రశేఖర్, పైచదువుల కోసం ల్యాప్‌టాప్ అవసరం ఉన్న విషయం తెలియడంతో వెంటనే స్పందించిన వ్యాపారవేత్త నాయిని వెంకటేశ్వర రెడ్డి ల్యాప్‌టాప్, లక్ష రూపాయల చెక్కును అందజేశారని చెప్పారు. తెలంగాణ గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన చంద్రశేఖర్, నాయిని వెంకటేశ్వర రెడ్డి గారి మద్దతుతో అంచెలంచెలుగా ఎదుగుతూ, ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నాడని పేర్కొన్నారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో మహిళా కాంగ్రెస్ నేతల ధర్నా.

ఢిల్లీ : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ మహిళా నేతలు ధర్నాకు దిగారు. పలు రాష్ట్రాల నుంచి భారీగా తరలి వెళ్లిన లీడర్స్.. సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మోడీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తెలంగాణ నుంచి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బోయలపల్లి రేఖ , మరికొందరు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు .మోడీ ప్రభుత్వం 'బేటీ బచావో.. బేటీ పడావో' అని గొప్పగా ప్రచారం చేస్తుంది. కానీ, ఆచరణలో మాత్రం అది ఎక్కడా కనిపించడం లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమ్మాయిలు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ధర్నాల్లో పాల్గొన్న మహిళా నేతలు వాపోయారు. భద్రత కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా పలువురు చెప్పారు. ఈ సందర్భంగా 'భాజాపా భగావో.. బేటీ బచావో' (బీజేపీని తరిమికొట్టండి.. ఆడ బిడ్డలను కాపాడండి) అని హిందీ అక్షరాల్లో రాసున్న ప్లకార్డులను ప్రదర్శించారు రేఖ. అయితే.. రేఖ, తదితరులు ర్యాలీగా మందుకు వెళ్లకుండా పోలీసులు బలగాలు అడ్డుకోవడంతో పక్కనే ఉన్న పార్కులో ప్లకార్డులతో నిరసన తెలిపారు.

ఆర్టీఐలో సామాజిక న్యాయం ఎక్కడ
ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూటి ప్రశ్న.

తెలంగాణ జాగృతితరపున ఎమ్మెల్సీ కవిత కీలక పోరాటాలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు సొంతపార్టీ బీఆర్ఎస్ తీరుగా బహిరంగంగా ఎండగడుతున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా సమాచార హక్కు చట్టం కమిషన్ లో కమిషనర్ల నియాకంలో ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ విమర్శల బాణం ఎక్కుపెట్టారు. సమాచార హక్కు చట్టం కమిషన్‌లో బీసీలు, ఎస్టీలకు చోటు ఇవ్వరా అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.ఎమ్మెల్సీ కవిత లో చేసిన పోస్టులో, 'సమాచార హక్కు చట్టం కమిషన్ లో బీసీలు, ఎస్టీలకు చోటు లేదా? ఇప్పటికే నియమించిన చీఫ్ కమిషనర్, నలుగురు కమిషనర్ లలో ఒక్కరు కూడా, ఎస్టీ, బీసీలు లేరు. మరో ముగ్గురు కమిషనర్ల నియామకాలకు రూపొందించిన ప్రతిపాదనల్లోనూ బీసీలు, ఎస్టీలకు ఛాన్స్ ఇవ్వలేదని తెలుస్తోంది. జనాభా దామాషా ప్రకారం పెండింగ్ లో ఉన్న మూడు కమిషనర్ పోస్టులను బీసీలు, ఎస్టీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో ఈ చర్యలే రూడీ చేస్తున్నాయి.' అని ట్వీట్ చేశారు

జూరాల ప్రాజెక్టు చూసేందుకు వెళ్లి.
రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గద్వాల: జూరాల ప్రాజెక్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. మానవపాడు మండలం ఏ.బూడిదపాడుకు చెందిన మహేశ్ (23) తన స్నేహితుడితో కలిసి జూరాల ప్రాజెక్టు చూసేందుకు బైక్‌పై వెళ్లాడు. ప్రాజెక్టు చూసిన తర్వత తిరుగు పయణమయ్యారు. ఈ క్రమంలో వారి బైకును వెనుక నుంచి వచ్చిన ఓ కారు ఢీకొంది.దీంతో మహేశ్ బైక్‌పై నుంచి ఎగిరి ప్రాజెక్టు గేట్ల ముందు పడిపోయాడు. వరద అధికంగా ఉండటంతో అందులో కొట్టుకుపోయి మృతి చెందాడు. బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని కర్నూలు దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అవినీతి పంచాయతీ కార్యదర్శిపై
చర్యలు తీసుకోవాలి : కొండేటి శ్రీను

నిడమనూరు, జూలై 21 : నిడమనూరు మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలో అక్రమ పద్ధతిలో బిల్లులు వసూలు చేసి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని సీపీఎం నల్లగొండ జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను బకాయిలను వసూలు చేసి రెండు సంవత్సరాలకు సంబంధించి బిల్లులు చెల్లించినట్టు రసీదులు ఇచ్చారన్నారు. ఇంటి పర్మిషన్, డెత్ సర్టిఫికెట్, పంచాయతీ ట్రాక్టర్ రిపేర్, ఇంటి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఇలా ప్రతీ దాంట్లో అవినీతికి పాల్పడుతున్నట్లు తెలిపారు. వసూలు చేసిన డబ్బులను గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా భాగాలు పంచుకుని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.అంతేకాకుండా గ్రామ పంచాయతీ కార్మికులను దళితులనే చిన్న చూపుతో హేళన చేస్తూ మాట్లాడుతున్నట్లు తెలిపారు. వారిపై పని ఒత్తిడి పెంచుతూ మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. పంచాయతీ కార్మికుల పట్ల వివక్ష, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వసూలు చేసిన నిధులను రికవరీ చేసి గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా కాపాడాలని వారు కోరారు. లేకుంటే జిల్లా అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పార్టీ మండల కమిటీ సభ్యుడు కుంచెం శేఖర్ ఉన్నాడు

కాంగ్రెస్ కీలక నేత హత్యకేసు.
వెలుగులోకి సంచలన విషయాలు

మెదక్ జిల్లా: కాంగ్రెస్ కీలక నేత అనిల్ హత్య కేసునుపోలీసులు ఛేదించారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు. గతంలో రవీందర్‌రెడ్డికి అనుచరుడిగా అనిల్ ఉన్నారు. ఇద్దరూ ఒకే గ్రామానికి చెందిన వారని పోలీసులు తెలిపారు.మెదక్‌లోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనిల్ హత్య కేసుకి సంబంధించిన వివరాలని వెల్లడించారు మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు. ఈనెల(జులై) 14న కాంగ్రెస్ నేత అనిల్‌ను కాల్పులు జరిపి హత్య చేశారని చెప్పుకొచ్చారు.ఐదుగురిని అరెస్టు చేశాంఈ కేసులో ఏ1 కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి. ఏ2 నాగరాజు, ఏ3 నాగభూషణంలని చేర్చామని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేశామని... మరో ఇద్దరినీ త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. ముగ్గురికి అనిల్ అంటే ద్వేషం ఉందని అన్నారు. అనిల్ హైదరాబాద్‌తో సహా పలుచోట్ల ల్యాండ్ సెటిల్‌మెంట్లు చేశారని తెలిపారు. కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి, అతని భార్య లక్ష్మీలకు అనుచరుడిగా అనిల్ ఉన్నారని వివరించారు. లక్ష్మీ మరణం తర్వాత రవీందర్‌రెడ్డికి, అనిల్‌కు విభేదాలు వచ్చాయని చెప్పారు. పెట్రోల్ బంకు విషయంలో ఇద్దరికి గొడవలు జరుగుతున్నాయని అన్నారు. రవీందర్ రెడ్డికి సంబంధించిన 12 ఎకరాల భూమి విషయంలో వివాదం ఉందని తెలిపారు. గ్రామంలోనూ తనపై అనిల్ దుష్ప్రచారం చేస్తున్నారని రవీందర్ రెడ్డి కోపం పెంచుకున్నారని అన్నారు. నాగభూషణం, నాగరాజులకు అనిల్‌తో గొడవలు ఉన్నాయని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.ఘటన స్థలంలో 4 బుల్లెట్లు.'ఈ నెల 14న రాత్రి 8 గంటలకు వరిగుంతం వద్ద అనిల్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. కానీ ముందు యాక్సిడెంట్ అనుకున్నారు. కానీ అనిల్ బాడీపై బుల్లెట్ గాయాలు ఉండటంతో ఘటన స్థలానికి వెళ్లాం. ఘటన స్థలంలో 4 బుల్లెట్ షల్స్ లభించాయి. ఇద్దరు డీఎస్పీలు, ఏడుగురు సీఐలతో దర్యాప్తు ప్రారంభించాం. అనిల్ హత్య కేసుని లోతుగా దర్యాప్తు చేశాం. కుటుంబ సభ్యులను విచారణ చేసి అనుమానితులను విచారించాము. ఇందులో రవీందర్ రెడ్డి, నాగరాజు, ఫరిద్ విజయవాడకు చెందిన చిన్నా హత్యలో పాలు పంచుకున్నారు. మొత్తం ఏడుగురు అనిల్ హత్యలో పాల్గొన్నారు. రవీందర్ రెడ్డి, అనిల్ మధ్య మొదట్లో మంచి సంబంధాలు ఉండేవి. రాను రాను ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. రవీందర్ రెడ్డి భూముని అనిల్ కౌలుకు చేశాడు ఆ సమయంలో వివాదం ఏర్పడింది. రవీందర్ రెడ్డి, అనిల్ మధ్య గ్రామంలో గొడవలు మొదల య్యాయి. రవీందర్ రెడ్డి భూమిని అమ్మనివ్వకుండా అనిల్ అడ్డుపడ్డాడు. నాగరాజు అనే వ్యక్తి సర్పంచ్‌గా పోటీ చేస్తా అంటే అనిల్ బెదిరించాడు' అని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
మంగళవారం, జూలై 22 2025

పహల్గాం ఉగ్రదాడి ఘటన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తోంది.

ఢిల్లీ : ఈ ఘటనపై చర్చించాలంటూ విపక్షాలు లోక్‌సభలో నిరసనకు దిగారు. దీంతో దిగువ సభలో గందరగోళం నెలకొంది. స్పీకర్ ఎంత చెప్పినా సభ్యులు వినకపోవడంతో లోక్‌సభ ను వాయిదా వేయాల్సి వచ్చింది.నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశామయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమయ్యాయి. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టారు. పహల్గాం

ఉగ్రదాడి ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలంటూ పట్టుబట్టారు. అయితే, ప్రశ్నోత్తరాల తర్వాత వాయిదా తీర్మానాలపై చర్చ చేపడదామని స్పీకర్ ఓంబిర్లా నచ్చజెప్పారు. అయినా ఎంపీలు వినిపించుకోలేదు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. విపక్షాల నిరసనల మధ్యే లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

ముంబై బాంబు పేలుళ్ల కేసులో షాకింగ్ తీర్పు

19 ఏళ్ల తర్వాత 12 మంది నిర్దోషులుగా విడుదల

ముంబై: 2006లో జరిగిన ముంబై రైలు పేలుళ్ల కేసులో బాంబే హైకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. 19 ఏళ్ల క్రితం ముంబై వెస్ట్రన్ రైల్వే నెట్‌వర్క్‌ను గడగడలాడించిన ఈ దాడిలో 180 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించి, వారి శిక్షలను రద్దు చేసిందిజస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్‌లతో కూడిన ప్రత్యేక ధర్మాసనం, ప్రాసిక్యూషన్ అందించిన సాక్ష్యాలు నిందితులను దోషులుగా నిరూపించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తేల్చింది. నిందితులు నేరం చేశారని నమ్మడం కష్టమని ప్రాసిక్యూషన్ ఈ కేసును నిరూపించలేకపోయింది. అందువల్ల, వారి శిక్షను రద్దు చేస్తూ, వారిని నిర్దోషులుగా ప్రకటిస్తున్నామని కోర్టు స్పష్టం చేసింది.జీవిత ఖైదును కూడా..జులై 11, 2006న ముంబై లోకల్ రైళ్లలో ఏడు బాంబు పేలుళ్లు సంభవించాయి. వెస్ట్రన్ రైల్వే లైన్‌లోని వివిధ స్టేషన్‌లలో ఈ పేలుళ్లు జరిగాయి. ఈ దాడి ముంబై నగరాన్ని తీవ్రంగా

కలచివేసింది. ఈ ఘటనలో 189 మంది మరణించగా, అనేకమంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత, 2015లో ఒక ప్రత్యేక కోర్టు 12 మందిని దోషులుగా తేల్చి, ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించింది.కానీ తాజాగా హైకోర్టు మాత్రం ఈ శిక్షలను రద్దు చేస్తూ, ఐదుగురికి విధించిన మరణశిక్ష, ఏడుగురికి విధించిన జీవిత ఖైదును కొట్టివేసింది. వారు ఇతర కేసులో నిందితులుగా లేకపోతే, వెంటనే జైలు నుంచి విడుదల కావాలని కోర్టు ఆదేశించిందిసాక్ష్యాలు లేకపోవడంతో..తీర్పు వెలువడిన తర్వాత, వివిధ జైళ్లలో ఉన్న నిందితులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరయ్యారు. నిర్దోషుల గురించి ప్రకటించడంతో తమ కోసం విజయవంతంగా వాదించిన న్యాయవాదులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సాక్ష్యాలు లేకపోవడం వల్ల నిందితులను విడుదల చేయాలని కోర్టు నిర్ణయించడం, న్యాయవ్యవస్థ తీర్పు గురించి ప్రస్తుతం హాట్ టాపిక్ మొదలైంది. అసలు ఈ కేసులో ఇప్పటివరకు సాక్ష్యాలు ఎందుకు దొరకలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ తీర్పు నిందితులకు ఊరటనిచ్చే విషయమే కానీ, ఈ ఘటన ముంబై చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది.

సీఎం స్టాలిన్ కు అస్వస్థత హాస్పిటల్ కు తరలింపు

చెన్నై : తమిళనాడుముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ నేటి ఉదయం తీవ్ర అస్వస్థత కు గురయ్యారు. మార్నింగ్ వాక్ చేస్తుండగా కల్లు తిరగడం లాంటి లక్షణాలు కనిపించడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను చెన్నైలోని అపోలో హాస్పిటల్‌కు తరలించారు. ఇక, అపోలో హాస్పిటల్ వైద్య బృందం సీఎం స్టాలిన్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం స్టాలిన్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని హాస్పిటల్ వర్గాలు హెల్త్ బులెటిన్ విడుదల చేశాయి.ఇక, అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ బీజీ మాట్లాడుతూ.. ఈ రోజు ఉదయం మార్నింగ్ వాక్ సమయంలో సీఎం స్టాలిన్‌కు తీవ్ర అస్వస్థత కలిగింది.. కళ్లు తిరగడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేస్తున్నాం.. వైద్యుల బృందం ఆయనను నిరంతరం పర్యవేక్షిస్తోందని వెల్లడించారు.చెన్నై తమిళనాడుముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ నేటి ఉదయం తీవ్ర అస్వస్థత కు గురయ్యారు. మార్నింగ్ వాక్ చేస్తుండగా కల్లు తిరగడం లాంటి లక్షణాలు కనిపించడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను చెన్నైలోని అపోలో హాస్పిటల్‌కు తరలించారు. ఇక, అపోలో హాస్పిటల్ వైద్య బృందం సీఎం స్టాలిన్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం స్టాలిన్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని హాస్పిటల్ వర్గాలు హెల్త్ బులెటిన్ విడుదల చేశాయి.ఇక, అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ బీజీ మాట్లాడుతూ.. ఈ రోజు ఉదయం మార్నింగ్ వాక్ సమయంలో సీఎం స్టాలిన్‌కు తీవ్ర అస్వస్థత కలిగింది.. కళ్లు తిరగడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేస్తున్నాం.. వైద్యుల బృందం ఆయనను నిరంతరం పర్యవేక్షిస్తోందని వెల్లడించారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా అరెస్ట్

అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా గురించి తన ట్రూత్ సోషల్ మీడియాలో సంచలన వీడియో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒబామాను ఎఫ్‌బీఐ ఏజెంట్లు ఓవల్ ఆఫీస్‌లో అరెస్ట్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. వీడియోలో మొదట అనేక మంది అమెరికా రాజకీయ నాయకులు ఎవరూ చట్టానికి అతీతులు కాదని పేర్కొన్నారు. ఆ తర్వాత ఒబామాను ఇద్దరు ఎఫ్‌బీఐ ఏజెంట్లు సంకెళ్లు వేసి అరెస్ట్ చేస్తున్నట్లుగా ఉంది. ఆ క్రమంలో ట్రంప్ అక్కడే కూర్చుని నవ్వుతూ కనిపిస్తున్నారు.ట్రంప్ చర్యలుచివరగా ఒబామా జైలు లోపల నారింజ రంగు ఖైదీ దుస్తులు ధరించి నిలబడి ఉన్నట్లుగా కనిపిస్తుంది. కానీ ఆ వీడియో మాత్రం నిజమైనది కాదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌సహాయంతో క్రియేట్ చేసిన వీడియో. ఇది ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ట్రంప్ ఈ వీడియోను పోస్ట్ చేసి ఒబామాను లక్ష్యంగా చేసుకోవడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్?గా మారింది. ట్రంప్ చర్యలు రాజకీయ ఉద్దేశాలతో చేసినవని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారుఅసలు కారణం ఇదేనా..గత వారం అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బర్డ్ ఓ సంచలన ప్రకటన చేశారు. 2016 ఎన్నికల తర్వాత ట్రంప్-రష్యా కుట్ర సిద్ధాంతాన్ని ఒబామా మాజీ అధికారులు తయారు చేశారని, ట్రంప్ అధ్యక్ష పదవిని అడ్డుకునేందుకు ఈ కుట్ర జరిగిందని ఆమె అన్నారు. దీనికి ఆధారాలు కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఒబామా పరిపాలనపై విచారణ జరపాలన్నారు. 2016లో ఇంటెలిజెన్స్‌ను రాజకీయం చేసి, ఆయుధంగా మార్చిన విధానాన్ని అమెరికన్లు చివరకు తెలుసుకుంటారని వెల్లడించారు. ఒబామా పరిపాలనలో.. డొనాల్డ్ ట్రంప్‌పై కొన్ని సంవత్సరాల పాటు తిరుగుబాటుకు పునాది వేశారని, ఇది అమెరికా ప్రజల ఇష్టాన్ని అణచివేసి, మన ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ను బలహీనపరిచిందని ఆమె ఎక్స్‌లో రాసుకొచ్చారు. ట్రంప్ తీరుపై..ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ దీనిపై 114 పేజీల డాక్యుమెంట్‌ను కూడా విడుదల చేసింది. ఈ డాక్యుమెంట్‌లో 2016 నవంబర్ ఎన్నికలకు ముందు, రష్యా.. సైబర్ మార్గాల ద్వారా ఎన్నికలను ప్రభావితం చేయడానికి ప్రయత్నించలేదని ఇంటెలిజెన్స్ కమ్యూనిటీ స్థిరంగా అంచనా వేసినట్లు తెలిపింది.అలాగే, డిసెంబర్ 8, 2016న ప్రెసిడెంట్ డైలీ బ్రీఫ్ డ్రాఫ్ట్‌లో రష్యా అమెరికా ఎన్నికల మౌలిక సదుపాయాలపై సైబర్ కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా ఇటీవలి అమెరికా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయలేదని పేర్కొంది. దీంతో ట్రంప్ ఈ చర్యలు, ఆరోపణలు రాజకీయ ఉద్దేశంతో చేసినవని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఒబామా పరిపాలనపై గబ్బర్డ్ ఆరోపణలు మరింత దర్యాప్తును డిమాండ్ చేస్తున్నాయి.

ఆర్థిక సంక్షోభం, రాజకీయ అనిశ్చితి ప్రధాని పదవి కోల్పోతారా

జపాన్ : జపాన్ రాజకీయాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ప్రధానమంత్రి శిగేరు ఇషిబా నేతృత్వంలోని అధికార కూటమికి జరిగిన కీలకమైన పార్లమెంటు ఎన్నికల్లో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. 248 సీట్లు ఉన్న జపాన్ ఎగువ సభలో సాధారణ మెజారిటీ (125 సీట్లు) సాధించడంలో ఇషిబా కూటమి విఫలమైంది. ఈ ఫలితం జపాన్‌లో రాజకీయ అస్థిరతను మరింత తీవ్రతరం చేసింది. 1955లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపన తర్వాత, రెండు సభల్లోనూ మెజారిటీ కోల్పోవడం ఇదే మొదటిసారి కావడం విశేషం.కూటమి కేవలం.ఇషిబా నేతృత్వంలోని దీని భాగస్వామి అయిన కోమెయిటో పార్టీ కలిసి కనీసం 50 సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కానీ, రెండు సీట్లు మాత్రమే ఫలితం తేలకుండా ఉండగా, కూటమి కేవలం 46 సీట్లు మాత్రమే సాధించింది. ఈ ఓటమి ఇషిబాకు పెద్ద షాకింగ్ అని చెప్పవచ్చు. అక్టోబర్‌లో జరిగిన దిగువ సభ ఎన్నికల్లో కూడా ఇషిబా కూటమి ఓడిపోయింది. అయినప్పటికీ, ఇషిబా తన నాయకత్వాన్ని కొనసాగించాలని నిశ్చయించుకున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు జపాన్ ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని స్పష్టం చేస్తున్నాయి.పెరిగిన ధరలు.జపాన్‌లో ప్రధానంగా

బియ్యం సహా అనేక ఆహార పదార్థాల ధరలు గణనీయంగా పెరిగాయి. ఈ ఆర్థిక సమస్యలు ఎన్నికల ప్రచారంలో కీలక అంశంగా మారాయి. ప్రజలు తమ జీవన వ్యయాన్ని తగ్గించే పరిష్కారాలను కోరుకుంటున్నారు. ఇదే సమయంలో జపాన్‌లో సాన్సెయిటో పార్టీ ప్రజాదరణ పెంచుకుంటోంది. విదేశీ వ్యతిరేక వైఖరి, సాంప్రదాయ లింగ భావనలకు మద్దతు ఇస్తూ, ఈ ఎన్నికల్లో 16 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ సూచిస్తున్నాయి. ఇది గతంలో కేవలం ఒక సీటు మాత్రమే ఉన్న ఈ పార్టీకి పెద్ద విజయమని చెప్పవచ్చు.అంతర్జాతీయంగా కూడా...మరోవైపు అంతర్జాతీయంగా, ఇషిబా ప్రభుత్వం మరిన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలోని ప్రభుత్వం, జపాన్‌తో వాణిజ్య చర్చల్లో పురోగతి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆగస్టులో అమలులోకి రానున్న 25% దిగుమతి సుంకం జపాన్‌పై మరింత ఒత్తిడిని పెంచింది. ఇప్పటికీ ఎగువ సభలో అతిపెద్ద పార్టీగా 38 సీట్లతో నిలిచింది. కానీ, ఆర్థిక, రాజకీయ సవాళ్ల మధ్య ఇషిబా తన కూటమిని కాపాడుకోవడం కష్టంగా మారింది.పదవి కోల్పోయారా..ప్రతిపక్ష పార్టీలైన కాన్స్టిట్యూషనల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ జపాన్ , డెమోక్రటిక్ పార్టీ ఫర్ ది పీపుల్ కొంత బలాన్ని సంపాదించాయి. ఈ క్రమంలో ప్రస్తుతానికి ఇషిబా ప్రధానమంత్రి పదవి కోల్పోలేదు. కానీ ఈ ఓటమి ఆయన నాయకత్వాన్ని మరింత బలహీనం చేసింది. జపాన్ ఇప్పుడు ఆర్థిక సంక్షోభం, రాజకీయ అనిశ్చితి సహా అంతర్జాతీయ ఒత్తిళ్లతో కూడిన క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇషిబా ఈ సవాళ్లను ఎలా ఎదుర్కొంటారనేది చూడాలి మరి.

ముంబైని ముంచెత్తిన భారీ వర్షం

నీట మునిగిన సబ్‌వేలు.. ఐఎండీ హెచ్చరికలు

ముంబై: ముంబైని భారీ వర్షం ముంచెత్తింది. రాత్రి నుంచి కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. చాలా ప్రాంతాలు నీట మునిగాయి. రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. అంధేరిలో రద్దీగా ఉండే సబ్‌వేలు సహా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో అంధేరీ సబ్‌వే ని అధికారులు మూసివేశారు.

ముంబై, రాయ్‌గఢ్‌లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. థానే, పాల్‌ఘర్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రానున్న 24 గంటల పాటు ముంబై, కొంకణ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఐఎండీ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముంబై సమీప ప్రాంతాల ప్రజలు సముద్ర తీరానికి వెళ్లొద్దని హెచ్చరించారు. అనవసర ప్రయాణాలను రద్దు చేసుకోవాలని సూచించారు.భారీ వర్షాలు విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇండిగో, స్పైస్‌జెట్ సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు కీలక అడ్వైజరీ జారీ చేశాయి. భారీ వర్షం కారణంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని.. ప్రయాణికులు షెడ్యూల్ టైమ్ కంటే కాస్త ముందే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవాలని సూచించాయి.

చిన్నపిల్లలు ఉంటే రెట్టింపు జరిమానా

ట్రాఫిక్ ఉల్లంఘనలపై కేంద్ర రవాణా శాఖ ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 20: చిన్న పిల్లలతో కలిసి వెళ్తూ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వాహనదారులకు రెట్టింపు జరిమానా విధించాలని రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదించింది. వాహనదారుల భద్రతను, జవాబుదారీ తనాన్ని పెంపొందించేందుకు ఈ ప్రతిపాదన చేసింది. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటింపు లేదా ఉల్లంఘన ఆధా రంగా డ్రైవర్లకు 'మెరిట్ అండ్ డీమెరిట్' (పాజి టివ్, నెగెటివ్) పాయింట్ సిస్టమ్ను కూడా ప్రతిపాదించింది.మోటార్ వాహనాల చట్టం సవరణల్లో భాగంగా ప్రతిపాదించిన ఈ మార్పులపై అన్ని మంత్రిత్వ శాఖలు తమ అభి ప్రాయాన్ని తెలియజేయాలని రోడ్డు రవాణా శాఖ కోరినట్టు తెలుస్తున్నది. వాహనాల్లో చిన్నపిల్లలను తీసుకెళ్లే అనేక మంది తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, పాఠశాలల బస్సు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని జరిమానాను రెట్టింపు చేయాలని ప్రతిపాదించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే ట్రాఫిక్ నేరాల జాబితాలోని ఏదైనా అంశాన్ని నిష్పాక్షికంగా అమలు చేయకపోతే అది కేవలం ఓ 'మెరుగైన' శాసన కసరత్తుగా, అవినీతికి మరొక మార్గంగా మిగిలిపోతుందని రోడ్డు భద్రతా నిపుణుల్లో ఓ వర్గం భావిస్తున్నది. మోటార్ వాహనాల చట్టం 100కుపైగా నేరా లను కవర్ చేస్తున్నప్పటికీ వేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రెడ్ సిగ్నల్ జంపింగ్, ఫోన్లను ఉపయోగించడం, సీట్ లేదా హెల్మెట్ ధరించకపోవడం లాంటి అరడజను నేరాల్లో మాత్రమే ట్రాఫిక్ పోలీసులు డ్రైవర్లను పట్టు కొని శిక్షించగలుగుతున్నారని వారు గుర్తు చేస్తున్నారు

బ్రిడ్జిపై రైలు వెళ్తుండగా కూలిన బేస్ భాగం తప్పిన పెను ప్రమాదం

హిమాచల్ ప్రదేశ్ : హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్షాలకు ప్రధాన నదులకు వరద పోటెత్తుతోంది. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. తాజాగా భారీ వర్షాల కారణంగా హిమాచల్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కాంగ్రా లోని ధంగులో చక్కి నది)పై ఉన్న రైల్వే వంతెన బేస్ ఒక్కసారిగా కూలిపోయింది . బ్రిడ్జిపై ఓ రైలు ప్రయాణిస్తున్న సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది.పఠాన్‌కోట్ మీదుగా ఢిల్లీ-జమ్ము మార్గంలో

చక్కి నదిపై ఈ వంతెనను నిర్మించారు. అయితే భారీ వర్షాల కారణంగా నదికి వరద పోటెత్తింది. బ్రిడ్జి కింద ఉన్న పునాది భాగం ఒక్కసారిగా కూలిపోయింది. వందలాది ప్రయాణికులతో ఓ రైలు బ్రిడ్జిపై ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఈ ఘటనతో ఆ మార్గంలో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. బ్రిడ్జి కింద బేస్ కూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

రాజకీయ పోరాటాలు మీకెందుకు

ఈడీపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసులో కర్నాటక సీఎం సిద్ధరామయ్య సతీమణి బీఎం పార్వతి, రాష్ట్రమంత్రి బైరతి సురేశ్‌లకు జారీ చేసిన సమన్లు కర్నాటక హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు ఆదేశాలను ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. పిటిషన్‌ను పరిశీలించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును విచారించడం ఏమాత్రం ఇష్టం లేదని బెంచ్ స్పష్టం చేసింది. ఈడీని ఎందుకు రాజకీయ పోరాటలకు ఉపయోగిస్తున్నారంటూ ఘాటుగా ప్రశ్నించింది.రాజకీయ యుద్ధాలను ఓటర్ల ముందు జరగనివ్వాలి అని సొలిటర్ జనరల్‌తో సీజేఐ అన్నారు. 'మిస్టర్ రాజు దయచేసి మమ్మల్ని నోరు తెరవమని అడకండి. లేకపోతే మేం ఈడీ గురించి కొన్ని కఠినమైన వ్యాఖ్యలు చేయాల్సి వస్తుంది. దురదృష్టవశాత్తు నాకు మహారాష్ట్రలో కొంత అనుభవం ఉంది. మీరు దేశవ్యాప్తంగా ఈ హింసను కొనసాగించరు. ఓటర్ల ముందు ఈ రాజకీయ యుద్ధాలు జరగనివ్వండి. మిమ్మల్ని (ఈడీ) ఎందుకు.. ఉపయోగిస్తున్నారు? సింగిల్ జడ్జి అనుసరించిన నిర్ణయంలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. విచిత్రమైన వాస్తవాలు, పరిస్థితుల్లో దాన్ని తోసిపుచ్చుతున్నాం' అంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..